# అనుబంధం – 4

## స్టాక్ బ్రోకర్ల, సబ్-బ్రోకర్ల మరియు క్లయింట్ల హక్కులు మరియు బాధ్యతలు

## *SEBI మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ లు ప్రిస్క్రయిబ్ చేసినట్లుగా*

1. ఎక్స్ఛేంజ్ లు/సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (SEBI) నిబంధనలు, బైలాస్ మరియు రెగ్యులేషన్లు మరియు ఎప్పటికప్పుడు దాని కింద జారీచేసిన సర్క్యులర్/నోటీసుల్లో నిర్వచించినట్లుగా ఎక్స్ఛేంజిల్లో లావాదేవీలకు అడ్మిట్ చేయబడిన సెక్యూరిటీలు/కాంట్రాక్టులు/ఇతర వాటిల్లో క్లయింట్ పెట్టుబడిపెట్టాలి/ట్రేడింగ్ చేయాలి.

2. ఎక్స్ఛేంజ్ నిబంధనలు, బైలాస్ మరియు రెగ్యులేషన్లు మరియు దాని కింద జారీచేసిన సర్క్యులర్/నోటీసులు మరియు SEBI నియమ నిబంధనలు మరియు ఎప్పటికప్పుడు అమలులో ఉన్న ప్రభుత్వ అధికారుల యొక్క సంబంధిత నోటిఫికేషన్లకు స్టాక్ బ్రోకర్, సబ్ బ్రోకర్ మరియు క్లయింట్ కట్టుబడివుండాలి.

3. సెక్యూరిటిల్లో లావాదేవీలు నిర్వహించేందుకు మరియు/లేదా కాంట్రాక్టుల డెరివేటివ్ ల్లో స్టాక్ బ్రోకర్ సామర్థ్యాన్ని క్లయింట్ సంతృప్తిపరచాలి మరియు స్టాక్ బ్రోకర్ ద్వారా ఆర్డర్లను అమలుపరచుకోవాలనుకోవాలి మరియు స్టాక్ బ్రోకర్ ద్వారా ఆర్డర్లను అమలుచేసే ముందు స్టాక్ బ్రోకర్ కి గల సామర్థ్యంపై క్లయింట్ ఎప్పటికప్పుడు సంతృప్తి చెందుతూనే ఉండాలి.

4. క్లయింట్ యొక్క సచ్ఛీలత మరియు ఆర్థిక పరిపుష్టి గురించి మరియు ఇవ్వబడే సర్వీసులకు సంబంధించిన పెట్టుబడి లక్ష్యాలను స్టాక్ బ్రోకర్ సంతృప్తిపరుస్తూనే ఉండాలి.

5. స్టాక్ బ్రోకర్ చర్యలు తీసుకునే ఏవైనా పరిమితులు, బాధ్యత మరియు సామర్థ్యంతో సహా, చేయవలసిన వ్యాపారానికి స్టాక్ బ్రోకర్ బాధ్యత యొక్క ఖచ్చితమైన స్వభావం క్లయింట్ కి తెలియజేసేందుకు స్టాక్ బ్రోకర్ చర్యలు తీసుకోవాలి.

6. సబ్-బ్రోకర్ అవసరమైన సహాయం ఇవ్వాలి మరియు క్లయింట్లతో జరిపే లావాదేవీలన్నిటిలోనూ స్టాక్ బ్రోకర్ కి సహకరించాలి.

**క్లయింట్ సమాచారం**

7. స్టాక్ బ్రోకర్ కి అవసరమైనట్లుగా క్లయింట్ ఇలాంటి వివరాలన్నిటినీ సపోర్టింగ్ వివరాలతో 'అకౌంట్ ని తెరిచే ఫారం'లో సమర్పించడాన్ని స్టాక్ ఎక్స్ఛేంజ్ లు/SEBI తప్పనిసరి చేశాయి.

8. అకౌంట్ ని తెరిచే డాక్యుమెంట్ ల్లోని తప్పనిసరి నిబంధనలన్నిటినీ క్లయింట్ తెలుసుకోవాలి. క్లయింట్ అంగీకరించిన నియమ నిబంధనల ప్రకారం, స్టాక్ బ్రోకర్ తెలియజేసిన అదనపు క్లాజులు లేదా డాక్యుమెంట్ లు ఏవీ తప్పనిసరి కాదు.

9. క్లయింట్ సామర్థ్యం పై మెటీరియల్ బేరింగ్ ఉండే పిటిషన్ ని/దివాళా పిటిషన్ ని లేదా ఏదైనా లిటిగేషన్ ని పరిష్కరించిన సమాచారంతో సహా, అకౌంట్ ఓపెనింగ్ సమయంలో మరియు ఆ తరువాత ఇచ్చినట్లుగా 'అకౌంట్ ని తెరిచే ఫారం' లోని సమాచారంలో ఏదైనా మార్పు ఉంటే, క్లయింట్ వెంటనే రాతపూర్వకంగా స్టాక్ బ్రోకర్ కి తెలియజేయాలి. క్లయింట్ ఎప్పటికప్పుడు ఆర్థిక సమాచారాన్ని స్టాక్ బ్రోకర్ కి ఇవ్వాలి/అప్ డేట్ చేయాలి.

10. అకౌంట్ ని తెరిచే ఫారంలో తెలియజేసినట్లుగా క్లయింట్ వివరాలన్నిటినీ లేదా క్లయింట్ కి సంబంధించిన ఏదైనా ఇతర సమాచారాన్ని స్టాక్ బ్రోకర్ మరియు సబ్-బ్రోకర్ గోప్యంగా ఉంచాలి మరియు ఏదైనా చట్టం/రెగ్యులేటరి అవసరాల ప్రకారం కావలసినట్లుగా మినహా వ్యక్తి/ అథారిటి ఎవ్వరికీ వాళ్ళు వీటిని వెల్లడించకూడదు. అయితే క్లయింట్ నుంచి అనుమతి పొందిన మీదట ఎవరైనా వ్యక్తికి లేదా అథారిటికి తన క్లయింట్ గురించిన సమాచారం వెల్లడించవచ్చు.

**మార్జిన్లు**

11. వర్తించే ప్రారంభ మార్జిన్లను, నిలిపివేసే మార్జిన్లను, ప్రత్యేక మార్జిన్లను లేదా స్టాక్ బ్రోకర్ లేదా ఎక్స్ఛేంజ్ అవసరమని పరిగణించిన ఇలాంటి ఇతర మార్జిన్లను లేదా క్లయింట్ ట్రేడింగ్ చేసే విభాగం(ల)కు వర్తించినట్లుగా ఎప్పటికప్పుడు SEBI ఆదేశించినట్లుగా క్లయింట్ చెల్లించాలి. అదనపు మార్జిన్లు (ఎక్స్ఛేంజ్, క్లియరింగ్ హౌస్/క్లియరింగ్ కార్పొరేషన్ లేదా SEBIకి అవసరం లేకపోయినప్పటికీ) తన స్వయం

మరియు సంపూర్ణ నిర్ణయాధికారం మేరకు సేకరించడానికి స్టాక్ బ్రోకర్ ని అనుమతించడం జరుగుతుంది మరియు నిర్దేశిత సమయంలోగా ఇలాంటి మార్జిన్లను చెల్లించవలసిన బాధ్యత క్లయింట్ కి ఉంది.

12. క్లయింట్ లు చెల్లించే మార్జిన్లు బకాయిలన్నిటినీ పూర్తిగా సంతృప్తిపరచాలని లేదనే విషయం క్లయింట్ అర్థంచేసుకోవాలి. నిలకడగా పెయిడ్ మార్జిన్లు ఉన్నప్పటికీ, క్లయింట్, ట్రేడ్ సెటిల్మెంట్ రోజున, కాంట్రాక్టు నిర్దేశించినట్లుగా/కావలసినట్లుగా ఇలాంటి మొత్తాలను మరింతగా చెల్లించవలసిన (లేదా పొందడానికి హక్కు) బాధ్యత లేదనే విషయం క్లయింట్ అర్థంచేసుకోవాలి.

**లావాదేవీలు మరియు పరిష్కారాలు**

13. క్లయింట్ మరియు స్టాక్ బ్రోకర్ మధ్య పరస్పరం అంగీకారయోగ్యమైన విధంగా లేదా రూపంలో, లేదా రాతపూర్వకంగా సెక్యూరిటీ/డెరివేటివ్స్ కాంట్రాక్టును కొనడానికి లేదా విక్రయించడానికి క్లయింట్ ఏదైనా ఆర్డరు ఇవ్వాలి. క్లయింట్ కి కేటాయించిన ప్రత్యేక క్లయింట్ కోడ్ లో మాత్రమే, క్లయింట్ యొక్క ట్రేడ్ ల అర్డర్లను స్థాక్ బ్రోకర్ పెట్టాలి మరియు అమలుచేయాలి.

14. ట్రేడింగ్/సెటిల్మెంట్ చక్రాలు, డెలివరి/పేమెంట్ షెడ్యూళ్ళు, ఎప్పటికప్పుడు వాటిల్లో ఏవైనా మార్పులు గురించి క్లయింట్ కి స్టాక్ బ్రోకర్ చెప్పాలి. ట్రేడింగ్ అమలుజరిగిన సంబంధిత స్టాక్ ఎక్స్చేంజ్ యొక్క ఇలాంటి షెడ్యూళ్ళను/ప్రక్రియలను అమలుపరచవలసిన బాధ్యత క్లయింట్ కి ఉంది.

15. క్లయింట్ డిపాజిట్ చేసిన డబ్బు/సెక్యూరిటిలను తన అకౌంట్ కి లేదా మరొక ఎవరైనా క్లయింట్ అకౌంట్ కి దూరంగా వేరే అకౌంట్ లో పెట్టేలా స్టాక్ బ్రోకర్ చూడాలి మరియు స్టాక్ బ్రోకర్ ఈ సొమ్మును తన కోసం లేదా మరొక క్లయింట్ కోసం లేదా SEBI నియమాలు, నిబంధనలు, సర్క్యులర్లు, నోటీసులు, మార్గదర్శకాలు మరియు/లేదా ఎక్స్చేంజ్ నియమాలు, నిబంధనలు, బైలాస్, సర్క్యులర్లు మరియు నోటీసుల్లో పేర్కొన్న ఉద్దేశాలకు కాకుండా ఇతర ఉద్దేశాలకు ఉపయోగించకూడదు.

16. ఎక్స్చేంజ్(లు) తమంతట తాముగా ట్రేడ్(ల)ను రద్దుచేసిన చోట, క్లయింట్ తరఫున చేసిన ట్రేడ్/లతో సహా ఇలాంటి ట్రేడ్ లన్నీ రద్దయిపోతాయి, క్లయింట్(ల)తో సంబంధిత కాంట్రాక్టు(ల)ను రద్దుచేసేందుకు స్టాక్ బ్రోకర్ కి హక్కు ఉంది.

17. ఎక్స్చేంజ్ లో నిర్వహించిన లావాదేవీలు ఎక్స్చేంజ్ ల నియమాలు, బైలాస్ మరియు నిబంధనలు మరియు వాటి కింద జారీచేసిన సర్క్యులర్లు/నోటీసులకు లోబడి ఉంటాయి మరియు ఇలాంటి ట్రేడ్ కి సంబంధం ఉన్న పార్టీలన్నీ ఎక్స్చేంజ్ ల నియమాలు, బైలాస్ మరియు నిబంధనలు మరియు వాటి కింద జారీసేసిన సర్క్యులర్లు/నోటీసుల ప్రొవిజన్లను అమలుచేసే ఉద్దేశంతో ట్రేడింగ్ జరిగిన ఎక్స్చేంజ్ బైలాస్ మరియు నిబంధనలు తెలియజేసిన కోర్టుకు సమర్పించాలి.

**బ్రోకరేజ్**

18. క్లయింట్ స్టాక్ బ్రోకర్ కి బ్రోకరేజి మరియు ఎప్పటికప్పుడు అమలులో ఉన్న మరియు క్లయింట్ అకౌంట్ కి వర్తించే, క్లయింట్ కి స్టాక్ బ్రోకర్ అందించిన లావాదేవీలకు మరియు సర్వీసులకు విధించబడే చట్టబద్ధ సుంకాలు చెల్లించాలి. సంబంధిత స్టాక్ ఎక్స్చేంజ్ ల నియమాలు, నిబంధనలు మరియు బైలాస్ మరియు SEBI నియమ నిబంధనల ప్రకారం అనుమతించదగిన గరిష్ఠ బ్రోకరేజికి మించి ఎక్కువ బ్రోకరేజిని స్టాక్ బ్రోకర్ విధించకూడదు.

**లిక్విడేషన్ మరియు అవుట్ ఆఫ్ పొజిషన్ ముగింపు**

19. స్టాక్ బ్రోకర్ యొక్క ఇతర హక్కులకు భంగం కలగకుండా (విషయాన్ని పంచాయతీకి పంపే హక్కుతో సహా), మార్జిన్లను లేదా ఇతర మొత్తాలను చెల్లించని కారణంగా, బకాయిలను చెల్లించని కారణంగా క్లయింట్ యొక్క పొజిషన్లన్నిటినీ లేదా కొన్నిటిని లిక్విడేట్ చేయడానికి/ముగించడానికి, మరియు ఇలాంటి లిక్విడేషన్/ముగింపు, ఏదైనా ఉంటే, వల్ల వచ్చిన మొత్తాలను క్లయింట్ యొక్క అప్పులు/బాధ్యతలపై సర్దుబాటు చేయడానికి స్టాక్ బ్రోకర్ కి హక్కు ఉందనే విషయం క్లయింట్ అర్థంచేసుకోవాలి. ఇలాంటి లిక్విడేషన్/ముగింపు వల్ల వచ్చిన ఏవైనా మరియు అన్ని నష్టాలు మరియు ఆర్థిక ఛార్జీలు క్లయింట్ కి విధించబడతాయి మరియు అతను వాటిని భరించవలెను.

20. క్లయింట్ మరణిస్తే లేదా దివాళా తీస్తే లేదా కొనేందుకు లేదా విక్రయించేందుకు క్లయింట్ ఆర్డరు ఇచ్చిన సెక్యూరిటిలను అందించేందుకు లేదా బదిలీచేసేందుకు లేదా పొందేందుకు లేదా చెల్లించేందుకు ఇతరత్రా అశక్తుడైతే, క్లయింట్ లావాదేవీని స్టాక్ బ్రోకర్ ముగించవచ్చు

మరియు నష్టాలను, ఏవైనా ఉంటే, క్లయింట్  ఎస్టేట్ పై క్లెయిమ్ చేసుకోవచ్చు. క్లయింట్ లేదా అతని నామినీలు, సక్సెసర్లు, వారసులు మరియు ఎసైనీ వీటి నుంచి వచ్చిన ఏదైనా మిగులును పొందడానికి హక్కు కలిగివుంటారు. నామినీ పేరుతో ఫండ్స్/సెక్యూరిటిల బదిలీ చట్టబద్ధ వారసునిపై స్టాక్ బ్రోకర్ చే చెల్లుబాటయ్యేలా విడుదల అవుతుందని క్లయింట్ గమనించాలి.

21. క్లయింట్ చెల్లింపు/డెలివరి చేయడంలో మరియు సంబంధిత అంశాల్లో డిఫాల్ట్ గురించిన సమాచారాన్ని స్టాక్ బ్రోకర్ సంబంధిత ఎక్స్చేంజ్ దృష్టికి తీసుకెళ్ళాలి. ఒకవేళ డిఫాల్టింగ్ క్లయింట్ కనుక కార్పొరేట్ సంస్థ/భాగస్వామ్యం/యాజమాన్య సంస్థ, లేదా ఏదైనా ఇతర కృత్రిమ చట్టబద్ధ సంస్థ అయితే, డైరెక్టర్(ల)/భాగస్వామి(ల), ఎవరు అయితే వారి పేరు(ర్ల)ను స్టాక్ బ్రోకర్ సంబంధిత ఎక్స్చేంజ్(ల)కు కూడా తెలియజేయాలి.

## వివాద పరిష్కారం

22. సంబంధిత ఎక్స్చేంజ్ ల మరియు SEBI వివరాలను క్లయింట్ కి స్టాక్ బ్రోకర్ అందజేయాలి.

23. తన ద్వారా జరిగిన లావాదేవీలన్నిటికీ సంబంధించి క్లయింట్ యొక్క ఫిర్యాదులన్నిటినీ పరిష్కరించడంలో మరియు షేర్ల బ్యాడ్ డెలివరికి గల అభ్యంతరాలను పోగొట్టడంలో, బ్యాడ్ డెలివరిని సరిదిద్దడంలో స్టాక్ బ్రోకర్ సహకరించాలి.

24. డిపాజిట్లు, మార్జిన్ మనీ, మొదలైన వాటికి సంబంధించిన ఏవైనా క్లెయిమ్లను మరియు/లేదా వివాదాలను ట్రేడింగ్ జరిగిన మరియు ఎప్పటికప్పుడు అమలులో ఉన్న సర్క్యులర్ లు/నోటీసులు జారీచేయబడిన చోట్ ఎక్స్చేంజిల నిబంధనలు, బైలాస్ మరియు రెగ్యులేషన్ల ప్రకారం పంచాయతీకి క్లయింట్ మరియు స్టాక్ బ్రోకర్ పంపాలి.

25. స్టాక్ బ్రోకర్ మరియు క్లయింట్ కి మధ్య కుదిరిన లావాదేవీల నుంచి ఉత్పన్నమైన ఏదైనా పంచాయతీ ప్రొసీడింగ్ లను స్టాక్ బ్రోకర్ వేగంగా పరిష్కరించాలి మరియు ఇలాంటి ప్రొసీడింగ్స్ లో ఇచ్చిన మధ్యవర్తి తీర్పులను అమలుచేయవలసిన బాధ్యత అతనిపై ఉంది.

26. క్లయింట్/స్టాక్ బ్రోకర్ కి సంబంధించిన ఏదైనా వివాదం పరిష్కారానికి అధీకృత ప్రతినిధి జారీచేసిన నిర్దేశనలను సదరు క్లయింట్/స్టాక్ బ్రోకర్ తరఫున వ్యవహరించడానికి సదరు ప్రతినిధికి అధీకృతం ఇచ్చే లేఖ ఆధారంగా క్లయింట్/స్టాక్ బ్రోకర్ కట్టుబడివుండవలసి ఉంటుందనే విషయం క్లయింట్/స్టాక్ బ్రోకర్ అర్థంచేసుకోవాలి.

## సంబంధాన్ని తెగతెంపులు చేసుకోవడం

27. స్టాక్ బ్రోకర్ డిఫాల్ట్ కావడం, రాజీనామా చేయడం లేదా బహిష్కరించబడటం లేదా సర్టిఫికెట్ ని బోర్డు రద్దుచేయడం లాంటి కారణాలతో సభ్యత్వం ఆపేయడంతో సహా స్టాక్ ఎక్స్చేంజ్ మెంబర్ గా స్టాక్ బ్రోకర్ లేకుండా పోతే, స్టాక్ బ్రోకర్ కి మరియు క్లయింట్ కి మధ్య సంబంధం తెగిపోతుంది.

28. ఎదుటి పక్షాలకు ఒక నెలకు తగ్గకుండా రాతపూర్వకంగా నోటీసు ఇచ్చిన తరువాత, ఎదుటి పక్షానికి కారణాలు ఏమీ ఇవ్వకుండానే తమ మధ్య సంబంధాన్ని స్టాక్ బ్రోకర్, సబ్-బ్రోకర్ మరియు క్లయింట్ తెగతెంపులు చేసుకోవచ్చు. ఇలా తెగతెంపులు చేసుకోవడంతో నిమిత్తం లేకుండా, ఈ సంబంధాన్ని తెగతెంపులు చేసుకోవడానికి ముందు జరిగిన లావాదేవీలకు సంబంధించి లేదా వాటి వల్ల ఉత్పన్నమయ్యే అన్ని హక్కులు, బాధ్యతలు మరియు ఉత్తరదాయిత్వాలు సంబంధిత పక్షాలపై లేదా అతని యొక్క సంబంధిత వారసులు, ఎగ్జిక్యూటర్లు, అడ్మినిస్ట్రేటర్లు, చట్టబద్ధ ప్రతినిధులు లేదా వారసులపై, ఎవరు అయితే వారు, ఉంటాయి మరియు కట్టుబడివుండాలి.

29. ఒకవేళ సబ్-బ్రోకర్ చనిపోతే/ దివాళాతీస్తే లేదా బోర్డుతో అతని రిజిస్ట్రేషన్ ని రద్దుచేసుకుంటే లేదా/స్టాక్ ఎక్స్చేంజ్ కనుక సబ్-బ్రోకర్ గుర్తింపును ఉపసంహరిస్తే మరియు/లేదా ఏ కారణంతోనైనా స్టాక్ బ్రోకర్ కనుక సబ్-బ్రోకర్ తో ఒప్పందాన్ని రద్దుచేసుకుంటె, ఈ విషయం క్లయింట్ కి తెలియజేయబడుతుంది మరియు క్లయింట్ ని స్టాక్ బ్రోకర్ యొక్క ప్రత్యక్ష క్లయింట్ గా పరిగణించడం జరుగుతుంది మరియు స్టాక్ బ్రోకర్, సబ్-బ్రోకర్ మరియు క్లయింట్ కి సంబంధించిన 'హక్కులు మరియు బాధ్యతలు' లోని క్లాజులన్నీ యథాతథంగా కొనసాగుతాయి, కనీసం ఒక నెలకు తగ్గకుండా రాతపూర్వక నోటీసు ఇవ్వడం ద్వారా తమ సంబంధాన్ని రద్దుచేసుకుంటున్నట్లుగా స్టాక్ బ్రోకర్ కి క్లయింట్ తెలియజేస్తే తప్ప.

## అదనపు హక్కులు మరియు బాధ్యతలు

30. డివిడెండ్ల విషయంలో క్లయింట్ కి గల హక్కులు, దాని ద్వారా చేసిన లావాదేవేలకు సంబంధించి రైట్స్ లేదా బోనస్ షేర్లకు సంబంధించి క్లయింట్ కి తగిన రక్షణ ఉండేలా స్టాక్ బ్రోకర్ చూడాలి మరియు సెక్యూరిటిల్లో లావాదేవీలు నిర్వహించిన క్లయింట్ ప్రయోజనాలకు భంగం కలిగించే దేనినీ చేయకూడదు.

31. SEBI మరియు ట్రేడింగ్ జరిగిన సంబంధిత ఎక్స్చేంజ్ ల నియమాలు, నిబంధనలు, బైలాస్, సర్క్యులర్లు, నోటీసులు మరియు మార్గదర్శకాలు ప్రకారం ఎప్పటికప్పుడు స్టాక్ బ్రోకర్ మరియు క్లయింట్ కూర్చొని అకౌంట్లను పరిష్కరించుకోవాలి.

32. చేసిన ట్రేడింగులకు స్టాక్ బ్రోకర్ తన కాన్స్టిట్యూయెంట్ లకు కాంట్రాక్టు నోట్ జారీచేయాలి. ఎక్స్చేంజ్ ఎప్పటికప్పుడు ప్రిస్క్రయిబ్ చేసిన ఫార్మాట్ లో, ఆర్డరు నంబరు, ట్రేడ్ నంబరు, ట్రేడ్ సమయం, ట్రేడ్ పరిమాణం, డెరివేటివ్స్ కాంట్రాక్టు వివరాలు, క్లయింట్ కోడ్, బ్రోకరేజి, విధించబడిన అన్ని ఛార్జీల వివరాలు మరియు అవసరమైన విధంగా ఇతర సంబంధిత వివరాలన్నిటితో సహా లావాదేవీలన్నిటి రికార్డు దీనిలో ఉండాలి మరియు ఎక్స్చేంజ్ నిర్ణయించిన సమయంలో మరియు పద్ధతిలో జారీచేయాలి. స్టాక్ బ్రోకర్ కాంట్రాక్టు నోట్స్ ని ఇన్వెస్టర్లకు ట్రేడింగ్ చేసిన ఒక పని దినం లోపల హార్డ్ కాపీలో లేదా డిజిటల్ సంతకం ఉపయోగించి ఎలక్ట్రానిక్ రూపంలో పంపాలి.

33. క్లయింట్ వేరే విధంగా తెలియజేస్తే తప్ప ట్రేడింగ్ జరిగిన సంబంధిత ఎక్స్చేంజ్ నుంచి మరియు ట్రేడింగ్ జరిగిన సంబంధిత ఎక్స్చేంజ్ ప్రిస్క్రయిబ్ చేసిన నియమ నిబంధనలకు లోబడి పేఅవుట్ అందినప్పటి నుంచి ఒక పని దినం లోపల క్లయింట్ కి స్టాక్ బ్రోకర్ తన ఫండ్స్ నుంచి లేదా సెక్యూరిటీల డెలివరి నుంచి, ఏదైతే అది, డబ్బు చెల్లించాలి.

34. ట్రేడింగ్ జరిగిన సంబంధిత ఎక్స్చేంజ్ నిర్దేశించిన సమయం లోగా ఫార్మాట్లో మరియు కాలంలో తన క్లయింట్లలో ప్రతి ఒక్కరికి సంబంధించి ఫండ్స్ మరియు సెక్యూరిటీలు రెండిటికీ పూర్తి 'అకౌంట్ల స్టేట్మెంట్'ని స్టాక్ బ్రోకర్ పంపాలి. ట్రేడింగ్ జరిగిన చోట సంబంధిత ఎక్స్చేంజ్ ఎప్పటికప్పుడు నిర్దేశించిన సమయంలోగా స్టేట్మెంట్లో ఏవైనా దోషాలను స్టాక్ బ్రోకర్ కి అందినప్పటి నుంచి క్లయింట్ నివేదించాలని కూడా స్టేట్మెంట్ తెలియజేయాలి.

35. స్టాక్ బ్రోకర్ డైలీ మార్జిన్ స్టేట్మెంట్లను క్లయింట్ కి పంపాలి. డైలీ మార్జిన్ స్టేట్మెంట్లో, ఇంటర్-ఆలియా, డిపాజిట్ చేసిన కొల్లేటరల్ వివరాలు, వినియోగించుకున్న కొల్లేటరల్ మరియు కొల్లేటరల్ స్టేటస్ ని (అందుబాటులో ఉన్న బ్యాలెన్స్/క్లయింట్ నుంచి రావలసినవి) నగదు, ఫిక్స్ డ్ డిపాజిట్ రసీదులు (FDR లు), బ్యాంకు గ్యారంటీ మరియు సెక్యూరిటిల వారీగా వివరాలతో ఇవ్వాలి.

36. స్టాక్ బ్రోకర్ తో ఒప్పందం చేసుకునేందుకు మరియు అధీకృతం ఇచ్చేందుకు కావలసిన న్యాయపరమైన సామర్థ్యం ఉందని క్లయింట్ నిర్ధారించుకోవాలి మరియు దాని కింద గల బాధ్యతలు మరియు వాగ్దానాలను నెరవేర్చగల సామర్థ్యం ఉండాలి. క్లయింట్ జరిపే లావాదేవీలన్నిటినీ అమలుపరిచేలా చూసేందుకు కావలసిన చర్యలన్నిటినీ ఇలాంటి లావాదేవీని నిర్వహించడానికి ముందు పూర్తిచేయాలి.

**ఎలక్ట్రానిక్ కాంట్రాక్టు నోట్స్ (ECN)**

37. ఒకవేళ క్లయింట్ కనుక కాంట్రాక్టు నోట్ ని ఎలక్ట్రానిక్ రూపంలో పొందాలనుకుంటే, అతను స్టాక్ బ్రోకర్ కి తగిన ఈ-మెయిల్ ఐడి ఇవ్వాలి. ఈమెయిల్-ఐడిలో ఏదైనా మార్పు ఉంటే స్టాక్ బ్రోకర్ కి క్లయింట్ తెలియజేయాలి. ఒకవేళ క్లయింట్ కనుక ఇంటర్నెట్ ట్రేడింగ్ ని ఎంచుకుంటే, ఈమెయిల్ ఐడిని మార్చవలసిందిగా చేసే అభ్యర్థనను క్లయింట్ కి నిర్దిష్టమైన యూజర్ ఐడి మరియు పాస్ వర్డ్ ద్వారా సురక్షితమైన ప్రవేశ మార్గం ద్వారా చేయాలి.

38. ఈ-మెయిల్ ద్వారా పంపే ECN అన్నిటిపై డిజిటల్ సంతకం చేసి, ఎన్క్రిప్ట్ చేసి, టేంపర్ చేయలేని రూపంలో మరియు ఐటి చట్టం, 2000 లోని నిబంధనలకు అనుగుణంగా స్టాక్ బ్రోకర్ పంపాలి. ఒకవేళ, ECN ని కనుక ఎటాచ్మెంట్ గా ఈ-మెయిల్ ద్వారా పంపితే, ఎటాచ్ చేసిన ఫైలుకు డిజిటల్ సంతకం, ఎన్క్రిప్ట్ చేసి మరియు టేంపర్ చేయడం వీలుకాని రూపంలో పంపాలి.

39. మెయిల్ బౌన్స్ అయినట్లు స్టాక్ బ్రోకర్ కి నోటిఫికేషన్ అందకపోతే, క్లయింట్ యొక్క ఈ-మెయిల్ ఐడికి కాంట్రాక్టు నోట్ అందినట్లుగా పరిగణించబడుతుందని క్లయింట్ గమనించాలి.

40. ECN ని మరియు ఈ-మెయిల్ యొక్క ఎక్నాలెడ్జ్మెంట్ ని ఐటి చట్టం, 2000లోని నిబంధనలకు అనుగుణంగా ఎక్స్చేంజ్ ప్రిస్క్రయిబ్ చేసిన పద్ధతిలో మరియు ఎప్పటికప్పుడు SEBI/స్టాక్ ఎక్స్చేంజ్ లు జారీచేసే నియమాలు/నిబంధనలు/సర్క్యులర్లు/మార్గదర్శకాల ప్రకారం సాఫ్ట్ మరియు నాన్-టేంపరబుల్ రూపంలో స్టాక్ బ్రోకర్ అట్టిపెట్టుకోవాలి. డెలివిరి ధృవీకరణ, అంటే కాంట్రాక్టు నోట్స్ ని పంపే

సమయంలో సిస్టమ్ లో రూపొందించిన లాగ్ రిపోర్టును SEBI/స్టాక్ ఎక్స్చేంజ్ లు నిబంధనల కింద తెలియజేసిన కాలం పాటు స్టాక్ బ్రోకర్ నిర్వహించాలి. క్లయింట్ కి డెలివర్ కాని/తిరస్కరించబడిన లేదా బౌన్స్ అయిన ఈ-మెయిల్స్ యొక్క కాంట్రాక్టు నోట్స్ వివరాలు లాగ్ రిపోర్టులో ఉంటాయి. తాము పంపిన మెయిల్స్ బౌన్స్ అయిన విషయం తెలియజేసే నోటిఫికేషన్ రసీదును SEBI/స్టాక్ ఎక్స్చేంజ్ ల నిబంధనలు తెలియజేసినంత కాలం అట్టిపెట్టేందుకు స్టాక్ బ్రోకర్ సాధ్యమైనన్ని చర్యలు తీసుకోవాలి.

41. ఎలక్ట్రానిక్ రూపంలో కాంట్రాక్ట్ నోట్స్ ని అందుకోవడం ఎంచుకొని క్లయింట్లకు భౌతిక రూపంలో స్టాక్ బ్రోకర్ కాంట్రాక్టు నోట్స్ పంపుతూనే ఉండాలి. క్లయింట్ కి ECN లను డెలివర్ చేయకపోతే లేదా క్లయింట్ ఈ-మెయిల్ ఐడి తిరస్కరించిన చోట (మెయిల్స్ బౌన్స్ కావడం), SEBI/స్టాక్ ఎక్స్చేంజ్ ల నిబంధనల కింద ఎప్పటికప్పుడు తెలియజేసే సమయం లోగా క్లయింట్ కి భౌతిక కాంట్రాక్టు నోట్ ని స్టాక్ బ్రోకర్ పంపాలి మరియు ఇలా భౌతిక కాంట్రాక్టు నోట్స్ ని పంపినట్లుగా ధృవీకరణను అట్టిపెట్టుకోవాలి.

42. క్లయింట్ కి ECN ల యొక్క ఈ-మెయిల్ కమ్యూనికేషన్ కి అదనంగా, అతను ఇచ్చిన వెబ్సైట్లో, ఏదైనా ఉంటే, ECN ని స్టాక్ బ్రోకర్ ఏకకాలంలో సురక్షితమైన విధానంలో ప్రచురించాలి మరియు ఇందుకోసం, కాంట్రాక్టు నోట్ ని ఎలక్ట్రానిక్ గా సేవ్ చేసుకునే మరియు/లేదా దీని ప్రింట్ అవుట్ తీసుకునే ఆప్షన్ తో, క్లయింట్ కి ప్రత్యేక యూజర్ నేమ్ మరియు పాస్ వర్డ్ కేటాయించాలి.

**చట్టం మరియు అధికార పరిధి**

43. ఈ డాక్యుమెంట్లో పొందుపరచిన నిర్దిష్టమైన హక్కులకు అదనంగా, ట్రేడింగ్ చేయాలని క్లయింట్ ఎంచుకున్న ఎక్స్చేంజ్ ల యొక్క నియమాలు, బైలాస్ మరియు నిబంధనల కింద మరియు దీని కింద జారీచేసిన సర్క్యులర్లు/నోటీసులు లేదా SEBI నియమ నిబంధనల కింద క్లయింట్ కి లేదా స్టాక్ బ్రోకర్ కి గల ఏవైనా ఇతర హక్కులను వినియోగించుకునేందుకు స్టాక్ బ్రోకర్ కి, సబ్-బ్రోకర్ కి మరియు క్లయింట్ కి హక్కు ఉంటుంది.

44. ఈ డాక్యుమెంట్లోని నిబంధనలు ఎల్లప్పుడూ ప్రభుత్వ నోటిఫికేషన్లకు, ఏవైనా నియమాలకు, నిబంధనలకు, మార్గదర్శకాలకు మరియు SEBI జారీచేసిన సర్క్యులర్లు/నోటీసులు మరియు ట్రేడింగ్ జరిగిన సంబంధిత స్టాక్ ఎక్స్చేంజ్ ల యొక్క ఎప్పటికప్పుడు అమలులో ఉండే నియమాలు, నిబంధనలు మరియు బైలాస్ కి లోబడి ఉంటాయి.

45. ఆర్బిట్రేషన్ మరియు కన్సిలియేషన్ చట్టం, 1996 కింద మధ్యవర్తి(లు) ఇచ్చిన ఏదైనా తీర్పుకు స్టాక్ బ్రోకర్ మరియు క్లయింట్ కట్టుబడివుండాలి. అయితే, మధ్యవర్తి తీర్పుతో ఉభయ పక్షాలు సంతృప్తిచెందకపోతే, స్టాక్ ఎక్స్చేంజ్ ల లోపల అప్పీలు చేసుకునే ఏర్పాటు కూడా ఉంది.

46. సందర్భోచితంగా ఇతరత్రా అవసరమైతే తప్ప, ఈ డాక్యుమెంటులో ఉపయోగించినప్పటికీ ఇక్కడ నిర్వచించని పదాలు మరియు వ్యక్తీకరణలకు ఎక్స్చేంజ్ లు/SEBI యొక్క నియమాలు, బైలాస్ మరియు నిబంధనలు మరియు వాటి కింద జారీచేసిన సర్క్యులర్లు/నోటీసుల్లో ఇచ్చిన అదే అర్థం కలిగివుంటాయి.

47. స్టాక్ బ్రోకర్ చేర్చిన ఏవైనా అదనపు స్వచ్ఛంద క్లాజులు/డాక్యుమెంటు ఎక్స్చేంజ్ లు/SEBI యొక్క నియమాలు/ నిబంధనలు/నోటీసులు/సర్క్యులర్లకు విరుద్ధంగా ఉండకూడదు. ఇలాంటి స్వచ్ఛంద క్లాజులు/డాక్యుమెంట్(ల)లో ఏవైనా మార్పులను 15 రోజుల నోటీసు ఇచ్చిన తరువాత మాత్రమే చేయాలి. ఎక్స్చేంజ్ లు/SEBI తెలియజేసిన హక్కులు మరియు బాధ్యతల్లో ఏవైనా మార్పులను కూడా క్లయింట్ల దృష్టికి తీసుకురావాలి.

48. ఇక్కడ ఇవ్వబడిన హక్కులు మరియు బాధ్యతలను SEBI నియమ నిబంధనల్లో లేదా ట్రేడింగ్ జరిగిన సంబంధిత స్టాక్ ఎక్స్చేంజ్ ల యొక్క బైలాస్, నియమ నిబంధనల్లో మార్పు కారణంగా చేస్తే, ఈ డాక్యుమెంటులో పేర్కొన్న పక్షాల యొక్క హక్కులు మరియు బాధ్యతల మార్పుల్లో ఇక్కడ ఇలాంటి మార్పులను నమోదు చేసినట్లుగా భావించబడుతుంది.

**క్లయింట్ కి స్టాక్ బ్రోకర్ అందించే ఇంటర్నెట్ మరియు వైర్లెస్ టెక్నాలజీ ఆధారిత ట్రేడింగ్ సదుపాయం (*'హక్కులు మరియు బాధ్యతలు'* డాక్యుమెంట్(ల)లో పేర్కొన్న క్లాజులన్నీ వర్తిస్తాయి. ఇంకా, ఇక్కడ పేర్కొన్న క్లాజులు కూడా వర్తిస్తాయి).**

1. వైర్లెస్ టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా ఇంటర్నెట్ ఆధారిత ట్రేడింగ్ (IBT) మరియు సెక్యూరిటీస్ ట్రేడింగ్ అందించేందుకు స్టాక్ బ్రోకర్ అర్హులవుతారు, దీనిలో ఇంటర్నెట్ ప్రొటోకాల్ ని (IP) ఉపయోగించే మొబైల్ ఫోన్, డేటా కార్డుతో ల్యాప్ టాప్ లాంటి సాధనాలను

ఉపయోగించడం ఉంటుంది. ఎప్పటికప్పుడు SEBI మరియు ఎక్స్చేంజ్ లు తెలియజేసినట్లుగా వైర్లెస్ టెక్నాలజిని ఉపయోగించి ఇంటర్నెట్ ఆధారిత ట్రేడింగ్/సెక్యూరిటిస్ అన్నిటినీ స్టాక్ బ్రోకర్ పాటించాలి.

2. క్లయింట్ కనుక సెక్యూరిటిస్లో పెట్టుబడి పెట్టాలనుకుంటే/ ట్రేడింగ్ చేయాలనుకుంటే, దీని కోసం క్లయింట్ ఇంటర్నెట్ ఆధారిత ట్రేడింగ్ సదుపాయం లేదా వైర్లెస్ టెక్నాలజిని ఉపయోగించడం ద్వారా సెక్యూరిటిల కోసం సదుపాయం ఉపయోగించాలని క్లయింట్ కోరుకోవచ్చు. స్టాక్ బ్రోకర్ యొక్క IBT సర్వీసును క్లయింట్ కి స్టాక్ బ్రోకర్ ఇవ్వాలి, మరియు SEBI/ ఎక్స్చేంజ్ ల నిబంధనలకు మరియు స్టాక్ బ్రోకర్ యొక్క వెబ్ సైట్ లో తెలియజేసిన నియమ నిబంధనలకు లోబడి మరియు దానిపై స్టాక్ బ్రోకర్ ఐబిటి సర్వీసును క్లయింట్ ఉపయోగించుకోవాలి, అవి ఎక్స్చేంజ్ లు/SEBI నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఉన్నట్లయితే.

3. సెక్యూరిటిల ట్రేడింగ్ తో ముడిపడివున్న ప్రత్యేకతలు, రిస్కులు, బాధ్యతలు, ఉత్తరదాయిత్వాలు మరియు లయబిలిటీస్ ని వైర్లెస్ టెక్నాలజీ/ ఇంటర్నెట్/స్మార్ట్ ఆర్డర్ మార్గంలో లేదా ఏదైనా ఇతర టెక్నాలజీ ద్వారా క్లయింట్ దృష్టికి స్టాక్ బ్రోకర్ తీసుకురావాలి.

4. స్టాక్ బ్రోకర్ యొక్క IBT సిస్టమ్ ప్రారంభ పాస్వర్డ్ ఇస్తుందని మరియు ఎక్స్చేంజ్ లు/SEBI ప్రిస్క్రయిబ్ చేసిన నిబంధనల్లో తెలియజేసినట్లుగా పాస్వర్డ్ పాలసీ ప్రకారం పాస్వర్డ్ ఇస్తుందని క్లయింట్ కి స్టాక్ బ్రోకర్ తెలియజేయాలి.

5. యూజర్ నేమ్ మరియు పాస్వర్డ్ ని గోప్యంగా మరియు భద్రంగా ఉంచుకోవలసిన బాధ్యత క్లయింట్ దే మరియు క్లయింట్ యొక్క యూజర్ నేమ్ మరియు/లేదా పాస్వర్డ్ ని ఉపయోగించి స్టాక్ బ్రోకర్ యొక్క IBT సిస్టమ్ ద్వారా ఎవరు ఆర్డర్లు పెట్టినా మరియు లావాదేవీలు నిర్వహించినా, ఇలా చేయడానికి ఆ వ్యక్తికి అధీకృతం ఇవ్వబడినా లేదా ఇవ్వబడకపోయినా, క్లయింట్ బాధ్యత వహించాలి. ఆర్డరు ఇచ్చిన సిస్టమ్ ద్వారా వైర్లెస్ టెక్నాలజీ ద్వారా ఇంటర్నెట్ ట్రేడింగ్/సెక్యూరిటిల ట్రేడింగ్ కి ప్రామాణిక టెక్నాలజీలు మరియు ఖచ్చితమైన సెక్యూరిటి చర్యలు అవసరమని కూడా క్లయింట్ తెలుసుకోవాలి క్లయింట్ మరియు/లేదా అతని అధీకృత ప్రతినిధి యొక్క పాస్వర్డ్ స్టాక్ బ్రోకర్ ఉద్యోగులు మరియు డీలర్లతో సహా, మూడో వ్యక్తి ఎవ్వరికీ వెల్లడించనని కూడా వాగ్దానం చేయాలి.

6. క్లయింట్ కనుక పాస్వర్డ్ మరచిపోతే, స్టాక్ బ్రోకర్ యొక్క IBT సిస్టమ్ లో సెక్యూరిటి లోపాలను కనుగొంటే, తన యూజర్ నేమ్/పాస్వర్డ్/అకౌంట్ గుండా అనధికారిక యాక్సెస్ జరిగినట్లు/లోపాలు ఉన్నట్లు కనుగొంటే/అనుమానిస్తే, ఇలాంటి అనధికార ఉపయోగం, తేదీ, విధానం మరియు ఇలాంటి అనధికారిక వాడకం వల్ల చోటుచేసుకున్న లావాదేవీల సంపూర్ణ వివరాలను క్లయింట్ వెంటనే స్టాక్ బ్రోకర్ కి లిఖితపూర్వకంగా తెలియజేయాలి.

7. వైర్లెస్ టెక్నాలజీ ద్వారా ఇంటర్నెట్/సెక్యూరిటిల ట్రేడింగ్ కి ఆర్డర్లు పెట్టేందుకు సర్వీసును ఉపయోగించుకోవడంతో ముడిపడివుండే ప్రమాదాలను క్లయింట్ తెలుసుకోవాలి మరియు అర్థంచేసుకోవాలి మరియు ఏదో ఒక రూపంలో క్లయింట్ యూజర్ నేమ్/పాస్వర్డ్ తో చేసిన చర్యలు వేటికైనా మరియు అన్నిటికీ క్లయింట్ సంపూర్ణంగా బాధ్యులు మరియు బాధ్యతవహించాలి.

8. క్లయింట్ అభ్యర్థన మేరకు ఆర్డర్/ట్రేడ్ ధృవీకరణను ఈమెయిల్ ద్వారా క్లయింట్ కి స్టాక్ బ్రోకర్ పంపాలి. ఆర్డరు/ట్రేడ్ ధృవీకరణ వెబ్ పోర్టల్ లో కూడా ఇవ్వబడుతుందని క్లయింట్ తెలుసుకోవాలి. ఒకవేళ క్లయింట్ కనుక వైర్లెస్ టెక్నాలజిని ఉపయోగించి ట్రేడింగ్ చేస్తుంటే, ఆర్డరు/ట్రేడ్ ధృవీకరణను క్లయింట్ యొక్క సాధనంపై స్టాక్ బ్రోకర్ పంపాలి.

9. ఇంటర్నెట్ పై ట్రేడింగ్ చేయడంలో అనేక అనుకోని అంశాలు ఉంటాయని మరియు హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్, సిస్టమ్స్, కమ్యూనికేషన్ లైన్స్, పెరిఫెరల్స్ మొదలైనవి అంతరాయాలు మరియు డిజ్ లొకేషన్లు కలిగిస్తాయని క్లయింట్ తెలుసుకోవాలి. అంతరాయం లేకుండా ఎల్లవేళలా స్టాక్ బ్రోకర్ యొక్క IBT సర్వీసు అందుతుందని స్టాక్ బ్రోకర్ మరియు స్టాక్ ఎక్స్చేంజ్ ఏ విధంగానూ చెప్పరు లేదా వారంటీ ఇవ్వరు.

10. స్టాక్ బ్రోకర్ యొక్క IBT సిస్టమ్ లెదా సర్వీసు లేదా ఎక్స్చేంజ్ యొక్క సర్వీసు లేదా సిస్టమ్ ల యొక్క ఏదైనా సస్పెన్షన్, అంతరాయం, లభించకపోవడం లేదా పనిచేయకపోవడానికి లేదా స్టాక్ బ్రోకర్/ ఎక్స్చేంజ్ ల నియంత్రణలో లేని కారణంతో క్లయింట్/స్టాక్ బ్రోకర్/ ఏక్స్చేంజ్ లో ఏదైనా లింకు/సిస్టమ్ వైఫల్యం కారణంగా ఆర్డర్లు అమలు జరగకపోతే, స్టాక్ బ్రోకర్ లేదా ఎక్స్చేంజ్ పై క్లయింట్ ఏ విధమైన క్లెయిమ్ చేయకూడదు.

## అనుబంధం – 5

## క్యాపిటల్ మార్కెట్ మరియు డెరివేటివ్స్ సెగ్మెంట్లకు రిస్కు వెల్లడింపు డాక్యుమెంటు

స్టాక్ ఎక్స్చేంజిల యొక్క ఈక్విటీల్లో/డెరివేటివ్ సెగ్మెంట్ ల్లో ట్రేడింగ్ పై ముఖ్యమైన సమాచారం ఈ డాక్యుమెంటులో ఉంటుంది. స్టాక్ ఎక్స్చేంజిల యొక్క ఈక్విటీల్లో/డెరివేటివ్ సెగ్మెంట్ ల్లో ట్రేడింగ్ కి ముందు ప్రాస్పెక్టివ్ కాన్స్టిట్యూయెంట్లందరూ ఈ డాక్యుమెంటును చదవాలి.

ఈ డిస్క్లోజర్ డాక్యుమెంటు యొక్క సంపూర్ణత, చాలటం లేదా ఖచ్చితత్వానికి స్టాక్ ఎక్స్చేంజిలు/SEBI సింగిల్ గా లేదా జాయింట్ గా మరియు వ్యక్తీకరణగా లేదా అంతర్గతంగా గ్యారంటీ ఇవ్వదు లేదా రిప్రజెంటేషన్ ఏమీ చేయదు లేదా ట్రేడింగ్ విభాగాల్లో పాల్గొనడం వల్ల కలిగే ఏవైనా మెరిట్లను స్టాక్ ఎక్స్చేంజిలు/SEBI ఎండార్స్ చేయవు లేదా పాస్ చేయవు. ఈ సంక్షిప్త స్టేట్మెంట్ రిస్కులన్నిటినీ మరియు ట్రేడింగ్ యొక్క ఇతర ప్రాధాన్యత అంశాలను వెల్లడించదు.

ముడిపడివున్న రిస్కులను దృష్టిలో ఉంచుకొని, రిస్కుకు మీ ఎక్స్పోజర్ మేరకు మరియు మీరు ప్రవేశిస్తున్న సంబంధం స్వభావాన్ని మీరు అర్థం చేసుకుంటే మీరు లావాదేవీలు నిర్వహించాలి.

స్టాక్ ఎక్స్చేంజిలో రిస్కు మారిపోతుండే ట్రేడింగ్ అయిన ఈక్విటీ షేర్లు, డెరివేటివ్ కాంట్రాక్టులు లేదా ఇతర పథకాల్లో ట్రేడింగ్, సాధారణంగా పరిమిత వనరులు గల/పరిమిత పెట్టుబడి మరియు/లేదా ట్రేడింగ్ అనుభవం మరియు రిస్కును తక్కువగా తట్టుకునే వారికి తగిన చోటు కాదనే విషయం మీరు తప్పకుండా  తెలుసుకోవాలి మరియు మెచ్చుకోవాలి. మీ  ఆర్థిక పరిస్థితి దృష్ట్యా మీకు ఇలాంటి ట్రేడింగ్  అనుకూలమైనదా అనే విషయం మీరు జాగ్రత్తగా పరిశీలించాలి. మీరు స్టాక్ ఎక్స్చేంజిల్లో ట్రేడింగ్ చేసి ప్రతికూల పర్యవసానాలు లేదా నష్టం అనుభవిస్తే, మీరు దీనికి పూర్తి బాధ్యత వహించాలి మరియు దీనికి స్టాక్ ఎక్స్చేంజిలు/వాటి క్లియరింగ్ కార్పొరేషన్ మరియు/లేదా SEBI ఏ విధంగానూ బాధ్యతవహించవు మరియు ముడిపడివున్న అపాయాల గురించి లేదా ముడిపడివున్న సంపూర్ణ రిస్కును సంబంధిత స్టాక్ బ్రోకర్ మీకు వివరించకూడదని విజ్ఞప్తి చేయడం మీకు కుదరదు. పర్యవసానాలకు కాన్స్టిట్యూయంట్ పూర్తిగా బాధ్యత వహించాలి మరియు  ఆ విషయంలో కాంట్రాక్టు దేనినీ రెసిండ్ చేయకూడదు. స్టాక్ ఎక్స్చేంజిల్లో ట్రేడ్ అయిన డెరివేటివ్ కాంట్రాక్టును కొనడానికి మరియు/లేదా విక్రయించడానికి ఆర్డర్లను అమలుచేసినప్పుడు లాభాలకు గ్యారంటీ ఉండదని లేదా నష్టాలకు మినహాయింపు ఉండదని కూడా మీరు తప్పకుండా ధృవీకరించాలి మరియు అంగీకరించాలి.

స్టాక్ బ్రోకర్ ద్వారా మీరు స్టాక్ ఎక్స్చేంజ్ ల్లో జరిపే లావాదేవీలు స్టాక్ బ్రోకర్ పొందుపరిచిన కొన్ని లాంఛనాలను మీరు నెరవేర్చడానికి లోబడి ఉంటాయని, నో యువర్ క్లయింట్ ఫారంని మీరు నింపడం, హక్కులు మరియు బాధ్యతలను, చేయవలసినవి మరియు చేయకూడనివి మొదలైన వాటిని మీరు చదవడం ఉంటాయి మరియు సంబంధిత స్టాక్ ఎక్స్చేంజ్ ల, వాటి క్లియరింగ్ కార్పొరేషన్ యొక్క నియమాలను, బైలాస్ ని మరియు నిబంధనలకు SEBI నిర్దేశించిన మరియు ఎప్పటికప్పుడు అమలులో ఉన్న మార్గదర్శకాలకు మరియు స్టాక్ ఎక్స్చేంజ్ లు లేదా దాని క్లియరింగ్ కార్పొరేషన్ జారీచేసిన మరియు ఎప్పటికప్పుడు  అమలులో ఉన్న సర్క్యులర్లకు లోబడి ఉంటాయి.

స్టాక్ ఎక్స్చేంజ్ లు  ఎలాంటి సలహా ఇవ్వవు మరియు ఇచ్చినట్లుగా భావించకూడదు మరియు స్టాక్ ఎక్స్చేంజ్ ల యొక్క ఎవరైనా స్టాక్ బ్రోకర్ తో మరియు/లేదా మూడవ వ్యక్తితో ఈ డాక్యుమెంటులో ఇవ్వబడిన సమాచారంపై  ఆధారపడి  ఏదైనా వ్యాపార బంధం ఏర్పరచుకునే ఎవరైనా వ్యక్తికి బాధ్యతవహించవు.   ఈ డాక్యుమెంటులో ఉన్న సమాచారం దేనినీ వ్యాపార సలహాగా పరిగణించకూడదు. ఇలాంటి ట్రేడింగ్ తో ముడిపడివున్న రిస్కులను క్షుణ్ణంగా అర్థంచేసుకోకుండా మరియు సమీక్షించకుండా ట్రేడ్ ని పరిగణనలోకి తీసుకోకూడదు. మీకు ఖచ్చితంగా తెలియకపోతే, మీరు దీనిపై తప్పకుండా ప్రొఫెషనల్ సలహా తీసుకోవాలి.

మీరు ట్రేడింగ్ చేయాలా లేదా మీ కోసం ట్రేడింగ్ చేసేందుకు ఎవరికైనా అధీకృతం ఇవ్వాలా అనే విషయం పరిశీలించేటప్పుడు, మీకు ఈ కిందివి తెలిసివుండాలి లేదా తప్పకుండా పరిచయం ఉండాలి:-

### 1. మౌలిక రిస్కులు:

**1.1 అధిక హెచ్చుతగ్గులుండే రిస్కు:**

హెచ్చుతగ్గులంటే స్టాక్ ఎక్స్ఛేంజ్ ల్లో ట్రేడింగ్ కార్యకలాపం కొనసాగేటప్పుడు సెక్యూరిటీ/డెరివేటివ్స్ కాంట్రాక్టు యొక్క ధరలో చోటుచేసుకునే శక్తివంతమైన మార్పులను సూచిస్తుంది. సాధారణంగా, సెక్యూరిటీ/డెరివేటివ్స్ కాంట్రాక్టులో హెచ్చుతగ్గులు అధికంగా ఉంటే, దాని ధరల్లో మార్పులు ఎక్కువగా ఉంటాయి. క్రియాశీల సెక్యూరిటిలు/డెరివేటివ్ ల కాంట్రాక్టుల కంటే తక్కువగా ట్రేడింగ్ అయిన సెక్యూరిటిల/డెరివేటివ్ కాంట్రాక్టుల్లో మామూలుగా అధిక హెచ్చుతగ్గులు ఉంటాయి. హెచ్చుతగ్గుల ఫలితంగా, మీ ఆర్డరు పాక్షికంగా మాత్రమే అమలుచేయబడతాయి లేదా అస్సలు అమలుజరగకపోవచ్చు, లేదా మీ ఆర్డరు అమలుజరిగిన ధర ఆఖరుగా ట్రేడింగ్ అయిన ధరకంటే గణనీయంగా భిన్నంగా ఉండొచ్చు లేదా ఆ తరువాత గణనీయంగా మార్పు ఉండొచ్చు, దీనివల్ల నోషనల్ లేదా అసలైన నష్టాలు కలగవచ్చు.

**1.2 తక్కువ ద్రవ్యత్వం ఉండే రిస్కు:**

ద్రవ్యత్వం అంటే సెక్యూరిటీల/డెరివేటివ్ కాంట్రాక్టులను వేగవంతంగా పోటీ ధరలో మరియు తక్కువ ధర వ్యత్యాసంతో కొనడానికి మరియు/లేదా విక్రయించడానికి మార్కెట్లో పాల్గొనేవాళ్ళకు గల సామర్ధ్యాన్ని సూచిస్తుంది. సాధారణంగా, మార్కెట్లో ఎక్కువ సంఖ్యలో ఆర్డర్లు లభిస్తే, ద్రవ్యత్వం ఎక్కువగా ఉంటుంది. ద్రవ్యత్వం అనేది ముఖ్యమైనదిఎందుకంటే ఎక్కువ ద్రవ్యత్వంతో, సెక్యూరిటిలను/డెరివేటివ్ కాంట్రాక్టులను వేగంగా మరియు అతితక్కువ ధర వ్యత్యాసంతో కొనడం మరియు/లేదా విక్రయించడం ఇన్వెస్టర్లకు సులభమవుతుంది, ఫలితంగా కొన్న లేదా విక్రయించిన సెక్యూరిథిలకు/డెరివేటివ్ లకు ఇన్వెస్టర్లు పోటీ ధర చెల్లించే లేదా పొందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. క్రియాశీల సెక్యూరిటిల/డెరివేటివ్ కాంట్రాక్టులతో పోల్చుకుంటే కొన్ని సెక్యూరిటిల/డెరివేటివ్ కాంట్రాక్టుల్లో తక్కువ ద్రవ్యత్వం రిస్కు ఉండొచ్చు. ఫలితంగా, మీ ఆర్డరు పాక్షికంగా మాత్రమే అమలుజరగవచ్చు, లేదా ఎక్కువ ధర వ్యత్యాసంతో అమలుజరగవచ్చు లేదా అస్సలు అమలుజరగకపోవచ్చు.

**1.2.1.** డే ట్రేడింగ్ వ్యూహంలో భాగంగా సెక్యూరిటిల/డెరివేటివ్ ల కాంట్రాక్టులను కొనడం లేదా విక్రయించడం వల్ల నష్టాలు కూడా కలగవచ్చు, ఎందుకంటే ఇలాంటి పరిస్థితిలో, సెక్యూరిటి/డెరివేటివ్ ల కాంట్రాక్టును డెలివర్ చేయడానికి లేదా పొందడానికి ఓపెన్ పొజిషన్ లేదా బాధ్యత ఏమీ లేకుండా, ఆశించిన ధర స్థాయిలతో పోల్చుకుంటే, తక్కువ/ అధిక ధరల్లో సెక్యూరిటిల/డెరివేటివ్ల కాంట్రాక్టులను విక్రయించవలసిరావచ్చు/కొనవలసిరావచ్చు.

**1.3 విస్తృతంగా వ్యాపించేవాటి స్ప్రెడ్ ల రిస్కు:**

స్ప్రెడ్ అనేది ఉత్తమ కొనుగోలు ధర మరియు ఉత్తమ విక్రయ ధరకు మధ్య గల వ్యత్యాసాన్ని సూచిస్తుంది. సెక్యూరిటి/డెరివేటివ్ ల కాంట్రాక్టును వెంటనే కొనడం లేదా కొన్ని విక్రుయించినప్పుడు ధరలో ఉన్న వ్యత్యాసాన్ని ఇది సూచిస్తుంది. మెరుగైన ధర ఏర్పాటుకు ఇది అవరోధం కలిగిస్తుంది.

**1.4 రిస్కును తగ్గించే ఆర్డర్లు:**

మార్కెట్ పరిస్థితుల్లో వేగంగా చోటుచేసుకున్న కదలిక కారణంగా కొన్నిసార్లు కొంత మేరకు నష్టాలను పరిమితం చేయడానికి ఉద్దేశించినదే ఆర్డర్లు పెట్టడం (ఉదా: "స్టాప్ లాస్" ఆర్డర్లు, లేదా "లిమిట్" ఆర్డర్లు) మరియు ఇలాంటి ఆర్డర్లను అమలుపరచడం అసాధ్యం చేయవచ్చు.

**1.4.1** ధరతో నిమిత్తం లేకుండా, ఎదుటి పక్షాన అర్డర్ల లభ్యతకు లోబడి 'మార్కెట్' ఆర్డరు వెంటనే అమలుపరచబడుతుంది, కస్టమర్ "మార్కెట్" ఆర్డరు అమలును వెంటనే అందుకోవచ్చు, అవుట్ స్టాండింగ్ ఆర్డర్ల ధరల లభ్యతపై అమలు ఉండొచ్చు, ఇది ఆర్డరు పరిమాణాన్ని, ఆన్ ప్రైస్ టైమ్ ప్రయారిటిని సంతృప్తిపరచవచ్చు. ఈ ధరలు ఆఖరులో ట్రేడ్ అయిన ధరలకు లేదా ఆ సెక్యూరిటి/డెరివేటివ్ ల కాంట్రాక్టులోని ఉత్తమ ధరకు మధ్య గణనీయంగా భిన్నంగా ఉండొచ్చని అర్ధం చేసుకోవాలి.

**1.4.2** "లిమిట్" ఆర్డరు ఆర్డరుకు తెలియజేసిన 'లిమిట్' ధరకు లేదా మెరుగైన ధరకు మాత్రమే అమలుచేయబడుతుంది. అయితే, కస్టమర్ ప్రైస్ ప్రొటెక్షన్ ని పొందినప్పుడు, ఆ ఆర్డరు అస్సలు అమలుజరగకపోయే సంభావ్యత ఉంటుంది.

**1.4.3** స్టాప్ లాస్ ఆర్డరును సాధారణంగా స్టాక్/డెరివేటివ్ కాంట్రాక్టు యొక్క ప్రస్తుత ధరకు "దూరంగా" పెడతారు, సెక్యూరిటి/డెరివేటివ్ కాంట్రాక్టు స్టాప్ ధరకు చేరుకుంటే, లేదా దానికి ట్రేడ్ అయితేనే మరియు అయినప్పుడు ఇలాంటి ఆర్డరు యాక్టివేట్ అవుతుంది. సెల్ స్టాప్ ఆర్డర్లు సాధారణంగా ప్రస్తుత ధరకంటే తక్కువగా ఎంటర్ అవుతాయి, బయ్ స్టాఫ్ ఆర్డర్లు సాధారణంగా ప్రస్తుత ధరకు మించి ఎంటర్ అవుతాయి. సెక్యూరిటి/డెరివేటివ్ కాంట్రాక్టు ముందుగా నిర్ణయించుకున్న ధరకు చేరితే, లేదా ఇలాంటి ధరలో ట్రేడ్ అయితే, స్టాప్ లాస్ ఆర్డర్ లు మార్కెట్/లిమిట్ ఆర్డరులోకి మారతాయి మరియు లిమిట్ లేదా బెటర్ ధరలోఅమలుజరుగుతాయి. సెక్యూరిటి/ డెరివేటివ్ కాంట్రాక్టు ముందుగా నిర్ణయించిన ధరలోకి చొచ్చుకుపోతే, లిమిట్ ఆర్డరు అమలుపరచడం జరుగుతుందని హామీ ఉండదు కాబట్టి, ఇలాంటప్పుడు, రెగ్యులర్ లిమిట్ అర్డరు మాదిరిగా, ఇలాంటి ఆర్డరు అమలుజరగకపోయే రిస్కు కలుగుతుంది.

### 1.5 వార్త ప్రకటనల రిస్కు:

ట్రేడింగ్ సమయంలో స్టాక్/డెరివేటివ్ ల కాంట్రాక్టు ధరను వార్తల ప్రకటనలు ప్రభావితం చేయవచ్చు, తక్కువ ద్రవ్యత్వం మరియు అధిక హెచ్చుతగ్గులతో కలిపినప్పుడు, సెక్యూరిటి/కాంట్రాక్టు ధరలో అకస్మాత్తుగా అనూహ్యమైన పాజిథివ్ లేదా నెగెటివ్ కదలికను కలిగించవచ్చు

### 1.6 వదంతుల రిస్కు:

కంపెనీల/కరెన్సీల గురించిన వదంతులు నోటి ద్వారా, వార్తపత్రికలు, వెబ్ సైట్లు లేదా న్యూస్ ఏజెన్సీల ద్వారా ప్రచారం జరగవచ్చు. కాబట్టి వదంతుల విషయంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండి వాటి ఆధారంగా చర్యలు తీసుకోకూడదు.

### 1.7 సిస్టమ్ రిస్కు:

మార్కెట్ ప్రారంభమైనప్పుడు మరియు మార్కెట్ ముగిసే ముందు తరచుగా అధిక పరిమాణంలో ట్రేడింగ్ జరుగుతుంటుంది. ఇలాంటి అధిక పరిమాణాలు రోజులో ఏ సమయంలోనైనా కూడా కలగవచ్చు. ఆర్డరు అమలులో లేదా ధృవీకరణలో ఇవి జాప్యం చేయవచ్చు.

**1.7.1** హెచ్చుతగ్గులు చోటుచేసుకునే సమయంలో, మార్కెట్లో పాల్గొనేవాళ్ళు నిరంతరం వాళ్ళ అర్డరు పరిమాణాన్ని లేదా ధరలను మార్చుతుంటారు లేదా తాజాగా ఆర్డర్లు పెడుతుంటారు, ఆర్డరును అమలుజరపడంలో మరియు దాని ధృవీకరణలో జాప్యం జరగవచ్చు.

**1.7.2** కొన్ని మార్కెట్ పరిస్థితుల్లో, సహేతుకమైన ధరలో మార్కెట్లో పొజిషన్ ని లిక్విడేట్ చేయడం కష్టం కావచ్చు లేదా అసాధ్యం కావచ్చు లేదా కొనుగోలు వైపు లేదా విక్రయం వైపు, అవుట్ స్టాండింగ్ ఆర్డర్లు లేనప్పుడు, లేదా అసాధారణ ట్రేడింగ్ యాక్టివిటి పరంగా ఏదైనా చర్య వల్ల సెక్యూరిటి/డెరివేటివ్ ల కాంట్రాక్టులో ట్రేడింగ్ నిలిచిపోతే లేదా సెక్యూరిటి/డెరివేటివ్ ల కాంట్రాక్టు సర్క్యూట్ ఫిల్టర్లను చేరుకుంటే లేదా మరొక కారణం దేనితోనైనా అస్సలు కాకపోవచ్చు.

### 1.8 సిస్టమ్/నెట్వర్క్ రద్దీ:

ఎక్స్చేంజ్ ల్లో ట్రేడింగ్ ఎలక్ట్రానిక్ మోడ్లో ఉంటుంది, శాటిలైట్/లీజ్ డ్ లైన్ ఆధారిత కమ్యూనికేషన్లపై ఆధారపడి, టెక్నాలజీల మరియు కంప్యూటర్ సిస్టమ్స్ సమ్మేళనాల ద్వారా ఆర్డర్లు పెట్టడం మరియు మళ్ళించడం జరుగుతుంది. ఆ విధంగా, కమ్యూనికేషన్ వైఫల్యం లేదా సిస్టమ్స్ సమస్యలు కలుగుతాయి లేదా సిస్టమ్ నుంచి స్పందన నెమ్మదిగా ఉండొచ్చు లేదా జాప్యం జరగవచ్చు లేదా ట్రేడింగ్ నిలిచిపోవచ్చు, ట్రేడింగ్ సిస్టమ్ కి/నెట్ వర్క్ కి యాక్సెస్ ని ఇలాంటి సమస్య/గ్లిచ్ ఉండొచ్చు, ఇది నియంత్రణలో లేకపోవచ్చు మరియు పాక్షికంగా లేదా సంపూర్ణంగా కొనుగోలు లేదా విక్రయ ఆర్డర్లను ప్రాసెస్ చేయడంలో లేదా ప్రాసెసింగ్ చేయడంలో జాప్యం జరగవచ్చు. ఈ సమస్యలు తాత్కాలికమైనవి కావచ్చని, మీకు అవుట్ స్టాండింగ్ ఓపెన్ పొజిషన్లు లేదా అమలుజరగని ఆర్డర్లు ఉన్నప్పుడు, అమలు జరిగిన లావాదేవీలన్నిటినీ పరిష్కరించవలసిన బాధ్యతల కారణంగా ఇవి రిస్కును సూచిస్తాయనే విషయం గమనించవలసిందిగా మీకు సూచించబడుతోంది.

**2. డెరివేటివ్స్ సెగ్మెంట్లకు సంబంధించినంత వరకు, ఈ కింది అదనపు ప్రత్యేకతలను దయచేసి గమనించండి మరియు తెలుసుకొనివుండండి:**

**2.1 "లివరేజ్" లేదా "గేరింగ్" ప్రభావం**

డెరివేటివ్స్ మార్కెట్లో, డెరివేటివ్స్ కాంట్రాక్టు విలువతో పోల్చుకుంటే, మార్జిన్ సొమ్ము కొద్దిగా ఉంటుంది, కాబట్టి లావాదేవీలు 'లివరేజ్ గా' ఉంటాయి లేదా 'గేర్అవుతాయి'. సాధారణంగా కొద్ది మొత్తం మార్జిన్ తో నిర్వహించబడే డెరివేటివ్స్ ట్రేడింగ్, మార్జిన్ మొత్తంతో పోల్చుకుంటే, అధిక లాభం లేదా నష్టం కలిగే సంభావ్యతను కల్పిస్తుంది. కానీ లావాదేవీల్లో లావాదేవీలు అధిక స్థాయిలో రిస్కు ఉంటుంది.

కాబట్టి డెరివేటివ్స్ వాస్తవంగా ట్రేడింగ్ చేయడానికి ముందు మీరు ఈ కింది స్టేట్మెంట్లను పూర్తిగా అర్థం చేసుకోవాలి మరియు పరిస్థితులు, అర్థిక వనరులు మొదలైన వాటిని పరిగణనలోకి తీసుకునేటప్పుడు కూడా అప్రమత్తంగా ట్రేడింగ్ చేయాలి. ఒకవేళ ధరలు మీకు వ్యతిరేకంగా కదిలితే, సాపేక్షికంగా తక్కువ సమయంలో, మీరు మార్జిన్ సొమ్ములో కొంత లేదా మొత్తం కోల్పోవచ్చు. పైగా, నష్టం అసలు మార్జిన్ సొమ్మును అధిగమించవచ్చు.

A. ఫ్యూచర్స్ ట్రేడింగ్ లో పొజిషన్ లన్నిటినీ రోజువారీగా పరిష్కరించడం ఉంటుంది. ప్రతి రోజు ఓపెన్ పొజిషన్లు ఇండెక్స్/డెరివేటివ్స్ కాంట్రాక్టు యొక్క ముగింపు స్థాయిపై ఆధారపడి మార్కెట్ కి మార్క్ చేయబడతాయి. ఒకవేళ కాంట్రాక్టు మీకు వ్యతిరేకంగా కదిలితే, ఇలాంటి కదలిక వల్ల కలిగే నష్టం సొమ్మును (నోషనల్) మీరు డిపాజిట్ చేయవలసి ఉంటుంది. ఈ సొమ్మును నిర్ణీత సమయంలోగా చెల్లించవలసి ఉంటుంది, సాధారణంగా మరుసటి రోజు ట్రేడింగ్ ప్రారంభంకావడానికి ముందు.

B. నిర్ణీత గడువు లోగా మీరు అదనపు సొమ్మును చెల్లించడంలో విఫలమైతే లేదా మీ అకౌంట్లో అవుట్ స్టాండింగ్ డెట్ కలిగితే, స్టాక్ బ్రోకర్ పొజిషన్ ని లేదా ప్రత్యామ్నాయ సెక్యూరిటిలను పాక్షికంగా లేదా సంపూర్ణంగా లిక్విడేట్ చేయవచ్చు. ఇలాంటప్పుడు, ఇలాంటి క్లోజ్-కట్ ల వల్ల కలిగిన ఏవైనా నష్టాలకు మీరు బాధ్యులవుతారు.

C. కొన్ని మార్కెట్ పరిస్థితుల్లో, లావాదేవీలను అమలుపరచడం ఇన్వెస్టర్లకు కష్టంగా లేదా సాధ్యంగా అనిపించవచ్చు. ఉదాహరణకు, లిక్విడిటి లాంటి అంశాల వల్ల ఇలాంటి పరిస్థితి కలగవచ్చు, అంటే బిడ్స్ లేదా ఆఫర్లు తగినంతగా లేకపోవడం లేదా ధర పరిమితి లేదా సర్క్యూట్ బ్రేకర్లు మొదలైనవాటి వల్ల ట్రేడింగ్ సస్పెన్షన్ జరిగినప్పుడు.

D. మార్కెట్ స్థిరత్వాన్ని నిర్వహించడానికి, ఈ కింది చర్యలను అవలంబించవచ్చు: మార్జిన్ రేటులో మార్పులు, నగదు మార్జిన్ రేటులో పెరుగుదల లేదా తరవి. ఈ కొత్త చర్యలను ప్రస్తుత ఓపెన్ ఇంటరెస్ట్ లకు కూడా వర్తింపజేయవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో, మీరు అదనపు మార్జిన్లను పెట్టవలసి ఉంటుంది లేదా మీ పొజిషన్లను తగ్గించుకోవలసి ఉంటుంది.

E. మీరు ట్రేడింగ్ చేయాలని ప్రణాళిక చేసుకున్న డెరివేటివ్ల కాంట్రాక్టుల యొక్క సంపూర్ణ వివరాలను, అంటే కాంట్రాక్టు స్పెసిఫికేశన్లను మరియు సంబంధిత బాధ్యతలను ఇవ్వవలసిందిగా మీరు మీ బ్రోకర్ ని అడగాలి.

2.2 **కరెన్సీ నిర్దిష్టమైన రిస్కులు:**

**1.** విదేశీ కరెన్సీ-డినామినేటెడ్ కాంట్రాక్టుల్లోని లావాదేవీల్లో లాభం లేదా నష్టం, అవి మీ సొంత లేదా మరొక జ్యూరిస్ డిక్షన్లో అవి జరిగినప్పటికీ, కాంట్రాక్టు యొక్క కరెన్సీ డినామినేషన్ ని మరొక కరెన్సీకి మార్చవలసిన అవసరం ఉన్నప్పుడు కరెన్సీ రేట్లలో హెచ్చుతగ్గుల వల్ల ప్రభావితమవుతాయి.

**2.** కొన్ని మార్కెట్ పరిస్థితుల్లో, పొజిషన్ ని లిక్విడేట్ చేయడం మీకు కష్టంగా లేదా అసాధ్యంగా అనిపించవచ్చు. కరెన్సీ డీరెగ్యులేట్ అయినప్పుడు లేదా ఫిక్స్ డ్ ట్రేడింగ్ బ్యాండ్లు వైడెన్ అయినప్పుడు ఇలా జరగవచ్చు.

**3.** కరెన్సీ ధరలు అత్యంత హెచ్చుతగ్గులకు లోనవుతుంటాయి. కరెన్సీలో ధర కదలికలు వీటితో సహా అనేక వాటి వల్ల ప్రభావితమవుతాయి: సరఫరా – డిమాండు సంబంధాల్లో మార్పు, ట్రేడ్, ద్రవ్య, ఆర్థిక, ఎక్స్చేంజ్ నియంత్రణ ప్రోగ్రాములు మరియు

ప్రభుత్వ పాలసిలు; విదేశీ రాజకీయ మరియు ఆర్థిక సంఘటనలు మరియు పాలసీలు; జాతీయ మరియు అంతర్జాతీయ వడ్డీ రేట్లలో మార్పులు మరియు ద్రవ్యోల్బణం; కరెన్సీ డీవాల్యుయేషన్, మార్కెట్ ప్లేస్ సెంటిమెంట్. ఈ అంశాలు వేటినీ వ్యక్తిగత సలహాదారుడు ఎవ్వరూ నియంత్రించలేరు మరియు అడ్వయిజర్ యొక్క సలహా వల్ల కస్టమర్ కి లాభదాయక ట్రేడ్ లు కలుగుతాయని లేదా ఇలాంటి సంఘటనల వల్ల కస్టమర్ కి నష్టాలు కలగవని హామీ ఇవ్వబడదు.

## 2.3 ఆప్షన్ హోల్డర్స్ కి రిస్కు:

1. ఆప్షన్ హోల్డర్ చాలా తక్కువ సమయంలో ఆప్షన్ కి సొమ్ము మొత్తాన్ని కోల్పోయే ప్రమాదం ఉంటుంది. వృధా అవుతున్న ఆస్తిగా ఆప్షన్ స్వభావాన్ని ఈ రిస్కు ప్రతిబింబిస్తుంది, దీని గడువు తీరిపోయినప్పుడు ఇది విలువలేనిదిగా మారుతుంది. ఆప్షన్ దారుడు సెకండరి మార్కెట్లో తన ఆప్షన్ ని విక్రయించకపోతే లేదా దాని గడువు ముగిసిపోవడానికి ముందు దాన్ని అమలుజరపకపోతే, ఆప్షన్లోని పెట్టుబడి మొత్తాన్ని తప్పకుండా కోల్పోతారు. ఆప్షన్ ఖర్చును కవర్ చేయడానికి సరిపోయేంత వరకు ఆప్షన్ ముగియడానికి ముందు ఊహించిన దిశలో అంతర్లీనంగా ఉన్న ధర మారకపోతే, ఇన్వెస్టర్ తన పెట్టుబడి మొత్తాన్ని లేదా గణనీయమైన భాగాన్ని అప్షన్ కోల్పోవచ్చు.

2. ఎక్స్చేంజ్ ఎక్స్ ర్సైజ్ పరిమితులను విధించవచ్చు మరియు తెలియజేసిన పరిస్థితుల్లో కొన్ని సమయాల్లో ఆప్షన్లను వినియోగించుకోవడాన్ని పరిమితం చేయడానికి పరిపూర్ణ అధికారం ఉంది.

## 2.4. ఆప్షన్ రైటర్ల రిస్కులు:

**1.** అంతర్లీనంగా ఉన్న ధర కదలిక కనుక ఊహించిన దిశలో లేకపోతే, ఆప్షన్ రైటర్ కి గణనీయమైన సొమ్మును కోల్పోయే రిస్కు ఉంటుంది.

**2.** అంతర్లీనంగా ఉన్న అదే ఆసక్తి పై ఇతర ఆప్షన్లను కొనడం ద్వారా తద్వారా స్ప్రెడ్ పొజిషన్ ని ఊహించడం ద్వారా లేదా మార్కెట్లు లేదా ఇతర మార్కెట్ల ఆప్షన్ లలో ఆప్షన్ రైటర్ రిస్కు తగ్గించవచ్చు. అయితే, రైటర్ స్ప్రెడ్ లేదా ఇతర హెడ్జింగ్ పొజిసదశన్ ని ఊహించిన చోట కూడా, నష్టభయాలు ఇప్పటికీ గణనీయంగా ఉండొచ్చు. స్పెరెడ్ పొజిషన్ సింపుల్ 'లాంగ్' లేదా 'షార్ట్' పొజిషన్ కంటే రిస్కు తక్కువగా ఉండాలని లేదు.

**3.** సమ్మేళనంలో అనేక ఆప్షన్లను కొనడం మరియు రైటింగ్ చేయడం, లేదా అంతర్లీనంగా ఉన్న ఆసక్తులను కొనడం లేదా షార్ట్ ని విక్రయించడం గల సమ్మేళనంలో ఆప్షన్లను కొనడం లేదా రైటింగ్ ఉండే లావాదేవీలు, ఇన్వెస్టర్లకు అదనపు రిస్కులు కలిగిస్తాయి. ఆప్షన్ స్ప్రెడ్లు లాంటి సమ్మేళన లావాదేవీలు, సింగిల్ ఆప్షన్ ని కొనడం లేదా రేటింగ్ చేయడం కంటే ఎక్కువ కాంప్లెక్స్ గా ఉంటాయి. పెట్టుబడిపెట్టడంలోనివి ఏరియాలోనైనా, బాగా అర్థం చేసుకోని కాంప్లెక్సిటిలోనే రిస్కు అంశం ఉందనే విషయం కూడా గమనించాలి. అంటే సమ్మేళన వ్యూహాలను పరిగణనలోకి తీసుకోకూడదని ఇది సూచించనప్పటికీ, ఆప్షన్లలో ఇన్వెస్ట్మెంట్లన్నిటి మాదిరిగానే, వివిధ మార్కెట్ పరిస్థితుల కింద సమ్మేళన లావాదేవీల యొక్క రిస్కులు మరియు సంభావ్య ప్రతిఫలాలకు సంబంధించిన అనుభవం మరియు పరిజ్ఞానం గల ఎవరినైనా సంప్రదించవలసిందిగా సలహా ఇవ్వబడుతోంది.

## 3. వైర్లెస్ టెక్నాలజీ/స్మార్ట్ ఆర్డర్ రూటింగ్ లేదా ఏదైనా ఇతర టెక్నాలజీ ద్వారా ట్రేడింగ్:

వైర్లెస్ టెక్నాలజీ/స్మార్ట్ ఆర్డర్ రూటింగ్ లేదా ఏదైనా ఇతర టెక్నాలజీతో ముడిపడివున్న ప్రత్యేకతలు, రిస్కులు, బాధ్యతలు, ఆబ్లిగేషన్లు మరియు లయబిలిటిలను నిర్వచించే ఏవైనా అదనపు ప్రొవిజన్లను క్లయింట్ దృష్టికి స్టాక్ బ్రోకర్ తీసుకురావాలి.

## 4. సాధారణమైనవి

**4.1** 'కాన్స్టిట్యుయెంట్' అనే పదంలో క్లయింట్, కస్టమర్ లేదా ఇన్వెస్టర్ ఉంటారు. ఎక్స్చేంజ్ లు అందించిన మెకానిజం ద్వారా సెక్యూరిటిల/డెరివేటివ్ ల కాంట్రాక్టులను సమీకరించేందుకు మరియు/లేదా విక్రయించేందుకు స్టాక్ బ్రోకర్ తో లావాదేవీలు చేసేవారు.

**4.2** 'స్టాక్ బ్రోకర్' అనే పదంలో స్టాక్ బ్రోకర్, బ్రోకర్ లేదా ఎక్స్చేంజ్ లలో చేర్చుకోబడిన మరియు SEBI నుంచి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ని కలిగివుండే స్టాక్ బ్రోకర్ ఉంటారు.

**అనుబంధం – 6**

**మార్గదర్శనం నోట్ - ఇన్వెస్టర్లకు ఎక్స్చేంజ్(ల)లో ట్రేడింగ్ కోసం చేయవలసినవి మరియు చేయకూడనివి**

**మీరు ట్రేడింగ్ ప్రారంభించడానికి ముందు**

1. మీరు SEBI రిజిస్టర్డు మధ్యవర్తులతో మరియు వారి ద్వారా మాత్రమే లావాదేవీలు జరపండి. స్టాక్ ఎక్స్చేంజిల వెబ్ సైట్ www.exchange.com మరియు SEBI వెబ్ సైట్ www.sebi.gov.in ల్లో లభించే జాబితా నుంచి మీరు వాళ్ళ SEBI రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ నంబరు చెక్ చేయవచ్చు.
2. మీరు KYC ఫారంని తప్పకుండా నింపాలి మరియు KYC ఫారంలోని ఖాళీ విభాగాలను కొట్టేయాలి.
3. మీరు తప్పనిసరి డాక్యుమెంట్లు అన్నిటినీ అంటే స్టాక్ బ్రోకర్ హక్కులు మరియు బాధ్యతలు, రిస్కు వెల్లడింపు పత్రం, పాలసీ మరియు ప్రక్రియ డాక్యుమెంటు, తప్పకుండా చదవాలి.
4. మీరు మరియు స్టాక్ బ్రోకర్ అంగీకరించిన ఏవైనా స్వచ్ఛంద క్లాజులను మీరు తప్పకుండా చదవాలి, అర్థంచేసుకోవాలి మరియు సంతకం చేయాలి. మీరు మరియు స్టాక్ బ్రోకర్ అంగీకరించిన క్లాజులను మీ సమ్మతి లేకుండా మార్చడం కుదరదు.
5. ట్రేడింగ్ కి మీకు బ్రోకర్ విధించిన కవరేజి, కమిషన్లు, ఫీజు మరియు ఇతర ఛారచజీలు మరియు SEBI/స్టాక్ ఎక్స్చేంజ్ లు నిర్దేశించిన సంబంధిత ప్రొవిజన్లను/మార్గదర్శకాల గురించి స్పష్టమైన ఐడియా పొందండి.
6. మీరు అమలుపరిచిన డాక్యుమెంట్ల కాపీని స్టాక్ బ్రోకర్ నుంచి ఉచితంగా పొందండి.
7. ఒకవేళ మీరు స్టాక్ బ్రోకర్ పేరుతో పవర్ ఆఫ్ అటార్నీ (POA) ఇవ్వాలనుకుంటే, మీ బ్యాంకు మరియు డీమ్యాట్ అకౌంట్ ని నిర్వహించేందుకు అనుమతి ఇవ్వండి, ఈ విషయంలో దయచేసి SEBI/ ఎక్స్చేంజ్ లు జారీచేసిన మార్గదర్శకాలు చదవండి.

**లావాదేవీలు మరియు పరిష్కారాలు**

8. మీరు రాతపూర్వకంగా ప్రత్యేకంగా అధీకృతం ఇస్తే ఎలక్ట్రానిక్ కాంట్రాక్టు నోట్స్ (ECN)లను స్టాక్ బ్రోకర్ జారీచేస్తారు. ఇందుకోసం మీరు స్టాక్ బ్రోకర్ కి మీ ఈమెయిల్ ఐడి ఇవ్వాలి. మీకు కంప్యూటర్ పరిజ్ఞానం లేకపోతే ECNని ఎంచుకోకండి.
9. మీ ఇంటర్నెట్ ట్రేడింగ్ అకౌంట్ పాస్వర్డ్ ని ఎవ్వరికీ ఇవ్వకండి.
10. స్టాక్ బ్రోకర్ కి నగదు రూపంలో డబ్బు ఏమీ చెల్లించకండి.
11. డబ్బు చెల్లింపులను స్టాక్ బ్రోకర్ పేరుతో అకౌంట్ పేయీ చెక్కు రూపంలో చేయండి. మీరు స్టాక్ బ్రోకర్ కి డబ్బు చెల్లించినట్లుగా/సెక్యూరిటిలను డిపాజిట్ చేసినట్లుగా తప్పకుండా డాక్యుమెంటరీ రుజువులు ఉంచుకోండి. తేదీ, స్క్రిప్, పరిమాణం, ఇలా చెల్లించిన డబ్బు లేదా డిపాజిట్ చేసిన సెక్యూరిటిలు ఏ బ్యాంకు పేరుతో మరియు ఏ బ్యాంకు/డిమ్యాట్ అకౌంట్ నుండో తెలియజేయాలి.
12. స్టాక్ ఎక్స్చేంజిల వెబ్సైట్ ల్లో ట్రేడింగ్ ని వెరిఫై చేసుకునే సదుపాయం లభిస్తుందని గమనించండి, కాంట్రాక్టు నోట్ లో తెలియజేసిన విధంగా ట్రేడింగ్ వివరాలను వెరిఫై చేసుకోవచ్చు. కాంట్రాక్టు నోట్ లో తెలియజేసిన వివరాలతో వెబ్సైట్లోని ట్రేడ్ వివరాలు సరిపోలకపోతే, సంబంధిత స్టాక్ ఎక్స్చేంజ్ యొక్క ఇన్వెస్టర్స్ గ్రీవెన్స్ సెల్ ని సంప్రదించవచ్చు.
13. రన్నింగ్ అకౌంట్ నిర్వహణ కోసం మీరు నిర్దిష్టమైన అధీకృతం ఇస్తే, ఫండ్స్ చెల్లింపు లేదా సెక్యూరిటిల డెలివరి (ఏదయితే అది), ఎక్స్చేంజ్ నుంచి పేఅవుట్ అందినప్పటి నుంచి ఒక పని దినం లోపల మీకు చేయబడవు. కాబట్టి, ఈ కింది షరతులకు లోబడి రన్నింగ్ అకౌంట్ ని స్టాక్ బ్రోకర్ నిర్వహించాలి:
    a) మీరు ఇచ్చిన అధీకృతంలో తేదీ వేయాలి, మీరు మాత్రమే సంతకం చేయాలి మరియు ఏ సమయంలోనైనా మీరు ఎత్తేసుకునే క్లాజు ఉండాలి.
    b) ఫండ్స్ లేదా సెక్యూరిటిల వాస్తవ పరిష్కారాన్ని స్టాక్ బ్రోకర్, మీ ప్రాధాన్యతను బట్టి క్యాలెండర్ త్రైమాసికంలో లేదా నెలలో కనీసం ఒకసారి చేయాలి. అకౌంట్ ని పరిష్కరించేటప్పుడు, ఫండ్స్ కోసం క్లయింట్ లెడ్జర్ నుంచి ఎక్స్ ట్రాక్ట్ ఉన్న 'అకౌంట్ల స్టేట్మెంట్' మరియు ఫండ్స్, సెక్యూరిటిల రిసెప్ట్ లు/డెలివరిలు అన్నిటినీ వెల్లడించే సెక్యూరిటిల రిజిస్టరు నుంచి ఎక్స్ ట్రాక్ట్ ని స్టాక్ బ్రోకర్ మీకు పంపుతారు. ఫండ్స్ మరియు సెక్యూరిటిల రిటెన్షన్ ని మరియు తనఖా పెట్టిన ఏవైనా షేర్ల వివరాలను

కూడా స్టేట్మెంట్ వివరిస్తుంది.

c) పరిష్కారం తేదీన, తనకు రావలసిన మొత్తాల కింద అవసరమైన సెక్యూరిటిలను/ఫండ్స్ ని స్టాక్ బ్రోకర్ అట్టిపెట్టుకోవచ్చు మరియు ఎక్స్ఛేంజ్ లు తెలియజేసిన పద్ధతిలో లెక్కించబడి, తదుపరి 5 ట్రేడింగ్ దినాలకు డెరివేటివ్ మార్జిన్ బాధ్యతలను నెరవేర్చేందుకు అవసరమవుతాయని భావించిన ఫండ్స్ ని కూడా అట్టిపెట్టుకోవచ్చు. నగదు మార్కెట్ లావాదేవీలకు సంబంధించి, పరిష్కార తేదీ నాటికి మారియు మరుసటి రోజు వ్యాపారానికి క్లయింట్ ల నుంచి బకాయివున్న ఫండ్స్ మరియు సెక్యూరిటిల పే-ఇన్ ఆబ్లిగేషన్ మొత్తాన్ని స్టాక్ బ్రోకర్ అట్టిపెట్టుకోవచ్చు, నగదు మార్కెట్లో ఇలాంటి పరిష్కారం తేదీ నాటికి అమలుచేసిన లావాదేవీల విలువ మేరకు ఫండ్స్/సెక్యూరిటిలను/మార్జిన్ ని అతను అట్టిపెట్టుకోవచ్చు.

d) అకౌంట్ స్టేట్మెంట్ లేదా చేసిన పరిష్కారం నుంచి ఏదైనా వివాదం తలెత్తితే, ఫండ్స్/సెక్యూరిటిస్ లేదా స్టేట్మెంట్, ఏదయితే అది, అందిన తేదీ నుంచి ప్రాధాన్యంగా 7 (ఏడు) పని దినాల లోపల రాతపూర్వకంగా స్టాతక్ బ్రోకర్ దృష్టికి తీసుకురావలెను. ఒకవేళ వివాదం తలెత్తితే, ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత ఎక్స్ఛేంజ్ యొక్క ఇన్వెస్టర్స్ గ్రీవెన్స్ సెల్ దృష్టికి తీసుకెళ్ళండి.

14. రన్నింగ్ అకౌంట్ నిర్వహణను మీరు ఎంచుకోకపోతే మరియు ఎక్స్ఛేంజిల నుంచి డబ్బు అందిన మరుసటి పని దినం నాడు ఫండ్స్/సెక్యూరిటిల డబ్బు అందకపోతే, దయచేసి ఈ విషయాన్ని స్టాక్ బ్రోకర్ దృష్టికి తీసుకెళ్ళండి. ఒకవేళ వివాదం తలెత్తితే, ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత ఎక్స్ఛేంజ్ యొక్క ఇన్వెస్టర్స్ గ్రీవెన్స్ సెల్ కి ఫిర్యాదు చేయండి.

15. స్టాక్స్ ఎక్స్ఛేంజిల నుంచి, ట్రేడింగ్ రోజు ముగింపులో ఎస్ఎంఎస్ లేదా ఈమెయిల్ ద్వారా ట్రేడ్ ధృవీకరణ ఎలర్ట్ లు/లావాదేవీల వివరాలు పొందాలంటే, దయచేసి స్టాక్ బ్రోకర్ వద్ద మీ మొబైల్ నంబరు మరియు ఈమెయిల్ ఐడి రిజిస్టరు చేసుకోండి.

**ఒకవేళ ట్రేడింగ్ సభ్యత్వం ఆగిపోతే**

16. ఒకవేళ స్టాక్ బ్రోకర్ తన సభ్యత్వాన్ని సరెండర్ చేస్తే, సభ్యత్వం నుంచి బహిష్కరిస్తే లేదా డిఫాల్టర్ గా ప్రకటిస్తే, ఇన్వెస్టర్ల నుంచి, స్టాక్ ఎక్స్ఛేంజ్ ల్లో 'ట్రేడింగ్ సిస్టమ్ పై అమలుచేసిన లావాదేవీలు'కు మాత్రమే సంబంధించిన క్లెయిమ్ లను ఆహ్వానిస్తూ స్టాక్ ఎక్స్ఛేంజ్ లు బహిరంగ నోటీసు ఇస్తారు. నిర్ణీత కాలం లోగా మరియు సపోర్టింగ్ డాక్యుమెంట్లతో సంబంధిత స్టాక్ ఎక్స్ఛేంజ్ లకు మీరు క్లెయిమ్ దాఖలు చేయాలి.

17. మీరు స్టాక్ బ్రోకర్ వద్ద డిపాజిట్ చేసే డబ్బుకు మరియు/లేదా సెక్యూరిటిలకు కల్పించిన రక్షణను, ప్రత్యేకించి స్టాక్ బ్రోకర్ డిఫాల్ట్ అయితే లేదా ఇన్సాల్వెన్సీ లేదా దివాళా తీస్తే మరియు ఇలాంటి డబ్బును మరియు/లేదా సెక్యూరిటిలను మీరు రికవర్ చేసుకునే పరిధి మేరకు, ట్రేడింగ్ అమలుజరిగిన సంబంధిత స్టాక్ ఎక్స్ఛేంజ్ యొక్క బైలాస్ మరియు నియమాలు మరియు ఎప్పటికప్పుడు అములులో ఉండే ఇన్వెస్టర్స్ ప్రొటెక్షన్ ఫండ్ స్కీమ్ చే పరిపాలించబడతాయని మీరు తెలుసుకోవాలి.

**వివాదాలు/ఫిర్యాదులు**

18. మధ్యవర్తిత్వ ప్రొసీడింగ్స్, బ్రోకర్ల పై జరిమానా చర్య మరియు స్టాక్ బ్రోకర్లపై ఇన్వెస్టర్లు చేసే ఫిర్యాదుల వివరాలు సంబంధిత స్టాక్ ఎక్స్ఛేంజ్ యొక్క వెబ్ సైట్లో ప్రదర్శించబడతాయని దయచేసి గమనించండి.

19. సంబంధిత స్టాక్ బ్రోకర్/సబ్-బ్రోకర్ కనుక మీ ఇష్యూని/సమస్యను/ఫిర్యాదును పరిష్కరించకపోతే, మీరు ఈ విషయాన్ని సంబంధిత స్టాక్ ఎక్స్ఛేంజ్ దృష్టికి తీసుకెళ్ళాలి. మీ ఫిర్యాదు పరిష్కారం పట్ల మీరు సంతృప్తిచెందకపోతే మీరు ఈ విషయాన్ని SEBI దృష్టికి తీసుకెళ్ళాలి.

20. ఫిర్యాదులను రిజిస్టర్ చేసేందుకు ప్రత్యేకంగా ఫిర్యాదుల పరిష్కార విభాగాన్ని/అనువర్తన అధికారి యొక్క ఈమెయిల్ ఐడిని సృష్టించడం స్టాక్ బ్రోకర్లు/సబ్-బ్రోకర్లందరికీ SEBI తప్పనిసరి చేసిందనే విషయం గమనించండి.